క్లుప్తంగా

17న యువ విజ్ఞప్తి దీక్ష

గన్నేరువరం: ప్రభుత్వ ప్రధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గన్నేరువరంలో నిర్మించాలని కోరుతూ ఈనెల 17న శ్రీలక్ష్మీనరసింహ స్వామి కాంప్లెక్స్ వద్ద యువ విజ్ఞప్తి దీక్ష నిర్వహించనున్నట్లు స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు గూడూరి సురేశ్ తెలిపారు. గుట్టల ప్రాంతంలో నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రంతో ప్రయోజనం లేదని, సంబంధిత పనులను నిలిపివేయాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉండేలా ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా ఈ దీక్ష చేపడుతున్నామని, మండల ప్రజలు, యువకులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

విధుల్లో చేరిన ఏఎస్సై


మొగిలి మల్లేశం

గంగాధర: గంగాధర పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఏఎస్సై మొగిలి మల్లేశం ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై గంగాధర వచ్చారు. స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

టెక్నికల్ మెంబర్‌గా మల్లేశంగౌడ్


మల్లేశంగౌడ్‌ను సన్మానిస్తున్న కబడ్డీ అసోసియేషన్ సభ్యులు

గన్నేరువరం: తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ మెంబర్‌గా గన్నేరువరంకు చెందిన బుర్ర మల్లేశంగౌడ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ ఒలింపిక్ భవనంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని వీరేశం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈసీ సమావేశంలో ఎన్నుకున్నట్లు మల్లేశంగౌడ్ తెలిపారు. క్రీడాకారులకు విశేష సేవలందించడంతోపాటు జిల్లా, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్‌లో వివిధ భాగాల్లో విధులు నిర్వహించారు. నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అమిత్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక


మల్లేశం

గంగాధర: ఉప్పరమల్యాల గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్టల మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జారతి మోహన్, ఆకుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా జారతి నర్సయ్య, కోశాధికారిగా ఆకుల అజయ్, కార్యదర్శులుగా జారతి శ్రీకర్, ఆకుల నవీన్, ఈసీ సభ్యులుగా వేల్పుల వెంకటి, గాండ్ల రమణ ఎన్నికయ్యారు.

పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పర్శరాములు



చిగురుమామిడి: ఇందుర్తి గ్రామానికి చెందిన బుర్ర పర్శరాములుగౌడ్‌ను జిల్లా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పర్శరాములుగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియామక పత్రాన్ని అందజేశారు.

మైనారిటీ గురుకులంలో వైద్యశిబిరం

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆదివారం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ డెర్మాటోలాజిస్ట్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమున్నవారికి ఉచితంగా మందులు అందించారు. డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు. పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ అధ్యక్షతన జరిగిన వైద్యశిబిరంలో వైద్యులు ఎం.వరప్రసాద్, జి.శ్రీనివాస్, జి.సాయి రంజిత్, హెల్త్ సూపర్‌వైజర్ పోచంపల్లి రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దాడిని ఖండిస్తున్నాం

జమ్మికుంట రూరల్: బీసీ ఉద్యమకారుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై తెలంగాణ జాగృతి నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామిగౌడ్ అన్నారు. తనుగుల గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జోగు రవికుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: తీన్మార్ మల్లన్న కార్యాలయంపై కవిత అనుచరులు దాడి చేయడం అమానుషమని యువజన నాయకుడు సంపతి ఉదయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

పోచమ్మ బోనాలు


చిగురుమామిడిలో..


చొప్పదండి: బోనాలతో వెళ్తున్న మహిళలు

చొప్పదండి: పట్టణంలోని గణేశ్‌నగర్‌లో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఇంటింటా బోనంతో మహిళలు పోచమ్మ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, బైండ్ల పూజారులతో ఊరేగించి అమ్మవారికి మొక్కులు సమర్పించారు.

చిగురుమామిడి: మండల కేంద్రంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి వచ్చారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్‌రెడ్డి, పోటు మల్లారెడ్డి, కొత్త ఇంద్రారెడ్డి, పన్యాల సమ్మిరెడ్డి, కొలుగూరి వెంకటరమణారెడ్డి, పన్యాల రాజేశ్వర్‌రెడ్డి, పన్యాల తిరుమల్‌రెడ్డి, కొత్త మహిపాల్‌రెడ్డి, కొమ్మూరి రవీందర్‌రెడ్డి, భూపతి ప్రమీల, నాగిరెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


నవాబుపేట్‌లో..


జమ్మికుంట: కలుసుకున్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

హుజూరాబాద్: పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం కాకతీయ పాఠశాలలో 2003–04లో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. గురువులను సన్మానించారు. అరవింద్, గౌతం, శ్రీనివాస్, వెంకటేశ్, విజ్ఞాన్, అశోక్ ఉన్నారు.

చిగురుమామిడి: నవాబుపేట్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జెడ్పీ పాఠశాల ఆవరణలో 1998–99లో 10వతరగతి చదివిన 50 మంది విద్యార్థులు కలుసుకున్నారు. ఆనాడు చదువు చెప్పిన గురువులు ఆంజనేయులు, అంజిరెడ్డి, హరికిషన్, వసంతరావు, శ్రీవాణిని సన్మానించారు. మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్‌కుమార్, కొత్తపల్లి ఆంజనేయులు, బోయిని బాబు, బొడ్డు భిక్షపతి, ఈగ వెంకటేశ్వర్లు, గూల్ల నర్సయ్య, బుర్ర అశోక్, కూతురు రాకేశ్‌రెడ్డి, బోయిని శ్రీనివాస్, ఎడెల్లి రవీందర్ పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని విజ్‌డమ్ జూనియర్ కళాశాలలో 2008–10లో ఇంటర్ ఎంపీసీ చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. అధ్యాపకులు, వ్యవస్థాపకుడు దబ్బెట రవీందర్, కరస్పాండెంట్ మల్లారెడ్డి, డైరెక్టర్లు బండి ప్రభాకర్, ప్రిన్సిపాల్ విజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు.

గన్నేరువరం: గన్నేరువరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990–91లో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. 35 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలు, తీపి గుర్తులు నెమరు వేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను సన్మానించారు.


గన్నేరువరంలో..


హుజూరాబాద్‌లో..

ఒత్తిడికి ఉపశమనం సాంస్కృతిక కార్యక్రమాలు


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

రామడుగు: సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. దేశరాజుపల్లి సమీపంలోని ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల రివాయత్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతోపాటు పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమాలు దేశ సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించడంతోపాటు దేశ కళల ఔన్నత్యాన్ని చాటి చెప్పొచ్చన్నారు. ఐఐటీ, ఐఐఐటీ, ఎన్‌ఐటీ, మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకం



జమ్మికుంట: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి, గోదాదేవి దేవాలయంలో స్వామివారి శ్రావణ నక్షత్రం పురస్కరించుకొని ఆలయ అర్చకులు కృష్ణామాచార్యులు, వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ముక్కా జితేంద్రగుప్తా, కమిటీ సభ్యులు కిషన్, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

పట్టణంలోని శ్రీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో సకాలంలో వర్షాలు కురవాలని, కరువు, కాటకాలు పోవాలని శ్రీఅన్నపూర్ణ, విశాలక్ష్మి అమ్మవార్లకు 15 పర్యాయాలు శ్రీలలిత సహస్ర నామ పారాయణం నిర్వహించారు. అర్చకుడు వేణుగోపాల్‌శర్మ, అన్నపూర్ణ సేవాసమితి, భవానీ భజన మండలి భక్తులు పారాయణం చేశారు.

వన భోజనాలు


మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

గంగాధర: కురిక్యాల, కొండన్నపల్లి, న్యాలకొండన్నపల్లి గ్రామాలకు చెందిన కుటుంబాలు ఆదివారం బొమ్మలమ్మ గుట్ట వద్దకు వెళ్లారు. బొమ్మలమ్మకు మొక్కులు చెల్లించి విరివిగా వర్షాలు కురవాలని కోరుకున్నారు. గుట్ట పరిసర ప్రాంతంలోనే వంటలు చేసుకొని భోజనాలు చేసి సాయంత్రం ఇళ్లకు చేరుకున్నారు. ఈ గ్రామాల ప్రజలు ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో వన భోజనాలకు వెళ్తుంటారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాగేశ్వర్‌రెడ్డి తదితరులు

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్: మహాత్మానగర్‌లోని స్వయంభూ శ్రీతాపాల లక్ష్మీనరసింహస్వామి 21వ అధ్యయన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ అర్చకులు తిరునగరి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో తాపాల ఆలయంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆగస్టు 3 నుంచి 9 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవ వేడుకలపై చర్చించారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడ పత్రిక, కరపత్రాన్ని విడుదల చేశారు. గౌరవాధ్యక్షుడు ఎడ్ల నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి నేదునూరి గంగరాజం, సహాయ కోశాధికారి మడుపు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కేతిరెడ్డి అంజిరెడ్డి, రామిడి మల్లారెడ్డి, అడిశెర్ల సత్యనారాయణ, అడిసెర్ల తిరుపతి, గూడ కమలాకర్, ఎడ్ల చిన్న జోగిరెడ్డి, సింగిరెడ్డి మనోహర్‌రెడ్డి, జిల్ల భూమేశ్వర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును జేసీబీతో తొలగించిన మాజీ సర్పంచ్


బీసీకాలనీ రోడ్డును తొలగిస్తున్న జేసీబీ

శంకరపట్నం: కన్నాపూర్ బీసీకాలనీ రోడ్డును మాజీ సర్పంచ్ జేసీబీతో ఆదివారం తొలగించారని కాలనీవాసులు ఆరోపించారు. కమలాపూర్ ఎమ్మెల్యేగా పని చేసిన ముద్దసాని దామోదర్‌రెడ్డి 1984లో బీసీకాలనీ రోడ్డు వేయించారని, 24 ఫీట్ల వెడల్పుతో ఉన్న రోడ్డును 2012లో రూ.25వేల సొంత డబ్బులతో మొరం పోయించినట్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ పాపిరెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ శివారెడ్డి జేసీబీతో పొలంలో రోడ్డును కొంతమేర తొలగిస్తూ చదును చేస్తుండగా.. సమాచారమందుకున్న కాలనీవాసులు, విండో మాజీ చైర్మన్ అడ్డుకోవడంతో పనులు నిలిపివేశారు. 24 ఫీట్ల వెడల్పుతో ఉన్న రోడ్డును 10 ఫీట్ల వరకు జేసీబీతో తొలగించారని ఆరోపించారు. తాజా మాజీ సర్పంచ్ సైతం రోడ్డుపై మొరం పోశారని, ఎంపీడీవో, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

తిమ్మాపూర్: మండల కేంద్రానికి చెందిన బూర్ల రాజేందర్ ఇటీవల ఆకస్మిక మరణం చెందాడు. విషయం తెలుసుకున్న 1999–00 పదోతరగతి స్నేహితులు రూ.42వేలను రాజేందర్ భార్య శ్రీవాణికి ఆదివారం అందించారు. తాటి పాముల రాము, బొర్ర శ్రీధర్, గోపగోని రాజుగౌడ్, అడిచెర్ల సతీశ్, చంద్రమౌళి, పబ్బ శ్రీనివాస్, సురేశ్, రమేశ్, శోభారాణి, కవిత, వనజ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

తిమ్మాపూర్: మండల కేంద్రానికి చెందిన న్యాలం హరీశ్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందాడు. శ్రీరామ విద్యాలయంలో అతడితో చదువుకున్న చిన్ననాటి స్నేహితులంతా కలిసి రూ.75వేలను జమ చేసి ఎల్ఎండీకాలనీ పోస్టాఫీస్‌లో హరీశ్ కుటుంబ సభ్యుల పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. బాండును ఆదివారం హరీశ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

నూతన వస్త్రాలు అందజేత


వస్త్రాలు అందిస్తున్న మోహన్, భాస్కర్

గన్నేరువరం: లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలుపుల మోహన్, కార్యదర్శి తేళ్ల భాస్కర్ జన్మదినం సందర్భంగా గన్నేరువరంకు చెందిన నిరుపేదలైన న్యాత రేణుక, న్యాత లచ్చవ్వకు ఆదివారం నూతన వస్త్రాలను అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు వారిని సన్మానించారు. బొడ్డు సునీల్, జీల ఎల్లయ్య, బూర శ్రీనివాస్, మాడుపు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఎస్సై క్రాంతికుమార్

ఇల్లందకుంట: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై క్రాంతికుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం సిరిసేడు గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు.



ఇల్లందకుంట: పాతర్లపల్లి వాగుపై లోతట్టు ప్రాంతంలో నిర్మించిన లోలెవల్ కల్వర్టుతో గ్రామస్తులతోపాటు పరకాల నుంచి జమ్మికుంట వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో వరదొస్తే రాకపోకలు నిలిచిపోవడమే కాక.. అత్యవసర పరిస్థితుల్లో జమ్మికుంటకు వెళ్లాలంటే అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైలెవెల్ కల్వర్టు నిర్మాణానికి పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీందర్, హుజూరాబాద్ డివిజన్ అధికారి, సెల్ నం.: 9440818419

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి


మాట్లాడుతున్న కొప్పుల శంకర్

హుజూరాబాద్: మల్టీపర్పస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పంచాయతీ కార్మికుల కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అర్హులైన కార్మికులందరికీ స్పెషల్ స్టేటస్ హోదా కల్పించాలన్నారు. నాయకులు మహంకాళి కొమురయ్య, తునికి సుధాకర్, లింగయ్య, మొగిలి, ఉమ్మడి శ్రీకాంత్, రాజు, మనక్క, సంపత్, నరేశ్, నితిన్, అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లను వెంటనే పెంచాలి


మాట్లాడుతున్న మంద రాజు

హుజూరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల సామాజిక పింఛన్లను వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సామాజిక పింఛన్లను రూ.6వేలకు పెంచాలన్నారు. పింఛన్లను పెంచాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వికలాంగుల ఆధ్వర్యంలో ఈనెల 17న జిల్లాలో జరిగే జిల్లా సదస్సుకు మంద కృష్ణమాదిగ హాజరవుతున్నారని తెలిపారు. నియోజకవర్గం నుంచి వేలాదిగా దివ్యాంగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, నాయకులు డాక్టర్ తడికమళ్ల శేఖర్, రొంటాల రాజ్‌కుమార్, మొలుగూరి అశోక్, తాళ్లపల్లి అమరేందర్‌గౌడ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం


కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన శ్రీనివాస్‌రెడ్డి

చొప్పదండి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కోనేరుపల్లిలో ఆదివారం పల్లెపల్లెకు కాంగ్రెస్ జెండా, సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వం అండ అనే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్‌రెడ్డి, ముద్దం తిరుపతిగౌడ్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, మునిగాల సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అడుగంటిన ముత్తారం చెరువు


ఏటా కళకళలాడిన చెరువు ఈసారి అడుగంటిపోవడంతో.. మత్స్యకారులు, రైతులు ఆందోళన చెందుతున్నారు.

శంకరపట్నం: జూలైలో మత్తడి పరవళ్లు దూకాల్సిన ముత్తారం రామసముద్రం చెరువులోకి వరద చుక్క రాకపోవడంతో అడుగంటిపోతోంది. వర్షాకాలం ఆరంభమై నెల రోజులు గడిచినా.. ఎగువ ప్రాంతంలో సైతం వర్షాలు కురవక రామసముద్రం చెరువులోకి వరద నీరు చేరక కొంతమేర నీరుంది. చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో వర్షం కురిస్తే వరద నీరు ఏటా ముత్తారం రామసముద్రం చెరువులోకి కేశవపట్నం వాగు నుంచి మత్తడి పరవళ్లు తొక్కేది. ప్రతీ